హైదరాబాద్ వార్త



పంజగుట్టలో నిషేధిత మత్తు ఇంజక్షన్‌లు స్వాధీనం

పంజగుట్ట, అక్టోబర్ 25 (ప్రభాతవార్త): నిషేధిత మత్తు కలిగించే ఇంజక్షన్‌లను తెలంగాణా పోలీసులు, యాంటీ నార్కోటిక్స్ విభాగం పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం..ఎలాంటి లైసెన్స్ లేకుండామత్తు కలిగించే నిషేధిత పెంటాజోసిన్ ఇంజక్షన్‌లను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ఫెడ్లర్‌ను, అతనివద్ద నుండి కొనుగోలు చేసి స్థానికంగా వవిక్రయిస్తున్న స్థానిక ఫెడ్లర్‌ను, వినియోగదారులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుండి పెద్ద ఎత్తున ఇంజక్షన్‌లను, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. బీహార్ రాష్ట్రం పాట్నాకు చెందిన విజయకుమార్‌గుప్త(25) ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. తరువాత కుటుంబ వ్యాపారంలో సాయం చేస్తుండేవాడు.ఈ సంవత్సరం జనవరిలో పాట్నాలోని ఓ మందులషాపులోఉద్యోగంలో చేరాడు.అక్కడ చాలామంది వినియోగదారులు పెంటాజోసిన్ ఇంజక్షన్‌లకోసం ఎక్కువరేటు చెల్లిస్తున్నట్లు గమనించాడు. అవి నిషేధిత మత్తు ఇంజక్షన్‌లు కావడంతో సాధారాణంగా మందుల దుకాణంలో దొరకవు. దీంతో పాట్నాలో ఎలాంటి అనుమతులు లేకుండా సొంత కంపెనీ ప్రారంభించాడు.అక్కడే ఓ ఆసుపత్రిలో పనిచేస్తున్న విజయ్‌తో స్నేహం చేస్తూ ఆసుపత్రి పేరుతో ఇంజక్షన్‌లు ఆర్డర్ ఇచ్చాడు. అవసరమైన వారికి సరఫరా చేసేందుకు వెబ్‌సైట్ ద్వారా ఇవ్వడానికి పథకం రచించి ఫేక్‌సైట్ తెరిచాడు. వినియోగదారుల అవసరాన్ని క్యాష్ చేసుకున్న వీరు వచ్చిన డబ్బున చెరిసగం పంచుకునే వారు. ఈ ఇంజక్షన్‌ల గురించి నగరానికి చెందిన యూసుఫ్‌గూడ నివాసి మహ్మద్ మెయినుద్దీన్ నగరంలో కూడా డిమాండ్ ఉందని గ్రహించి విజయకుమార్‌ను సంప్రదించాడు. అక్కడ నుండి కొరియర్ ద్వారా తెప్పించుకుని ఇక్కడ ఎక్కువ ధరకు అమ్మకాలు సాగించేవాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నిందితుల కదలికలను గమనించడంతో పాటు పాట్నాకు ప్రత్యేక బృందం వెళ్ళి విజయకుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.అతనికి పాట్నాలో సహకరించిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా నగరంలో ఐదుమంది వినియోగదారులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.పంజగుట్ట పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మాదక ద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాం

-నగర సిపి సివి ఆనంద్

-సిబ్బందికి ప్రత్యేక మార్గదర్శకాలు

-సిఎం రేవంత్‌రెడ్డి సైతం ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారు

-ఇతర రాష్ట్రాల సరఫరాకు అడ్డుకట్ట వేస్తాం

వంజగుట్ట, అక్టోబర్ 25 ప్రభాతవార్త : మాదక ద్రవ్యాలపై పోరు కొనసాగుతుందని, నగరంలో మత్తు పదార్థాలు అనేవి లేకుండా చేయడమే తమముందున్న తక్షణ కర్తవ్యమని నగర పోలీసు కమిషనర్ సీవి ఆనంద్ వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువిషయాలను వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఈ విషయంలో సీరియస్‌గా ఉండి డ్రగ్స్‌ను తుదముట్టించాలని ఆదేశించారని తెలిపారు. గత నెలలో హెచ్‌న్యూ పనితీరును అంచనావేసి బలోపేతం చేయడం జరిగిందన్నారు. నగరానికి వచ్చే డ్రగ్స్ సింథటిక్ డ్రగ్స్ బెంగుళూరు, గోవాల నుండి సరఫరా అవుతున్నాయని, గంజా ఒడిషా,చత్తీస్ఘడ్,ఏపీ నుండి సరఫరా అవుతుందనే విషయాన్ని గుర్తించడం జరిగిందన్నారు.తాము ముందుగా బెంగుళూరు నుంచి సరఫరా అవుతున్న డ్రగ్స్ పై దృష్టి పెట్టటం జరిగిందన్నారు.విదేశీయులు కానీ, అంతర్రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారులు కానీ ముందుగా బెంగుళూరులోనే హోల్‌సేల్‌గా కొనుగోలు చేస్తున్నారని తమకు పూర్తి సమాచారం ఉందన్నారు. వీరు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వివిధ రకాల సైట్స్, వాట్సప్ గ్రూప్‌లు ద్వారా సంప్రదించి పేమెంట్ చేస్తారని తెలిపారు. వీరు మత్తుపదార్థాలను చాలా పక్కాగా, ఎవరికీ ఎటువంటి అనుమానం రాకుండా సప్లయి చేయడానికి రకరకాల పద్ధతులను అవలంభిస్తుంటారని ఆయన వివరించారు.ఎవరితో ఎవరు డైరక్ట్‌గా సంప్రదించకుండా వీరు పని ముగిస్తుంటారని తెలిపారు. ఆర్థిక లావాదేవీలు కూడా వేరేవారి అకౌంట్ నుండి ఫేక్ గా జరుగుతున్నట్లు తాము గుర్తించామన్నారు. ఇటీవల తాము పట్టుకున్న వారిని విచారిస్తే సప్లయిర్స్ అంతా బెంగుళూరులో ఉండి కథ నడిపిస్తుంటారని, ఇక్కడ కేవలం డెలివరీ బాయ్స్ మూత్రమే తమకు అపుడపుడు పట్టుబడుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు...

ఫోన్ ఆధారంగా మరికొన్ని లింక్‌లు దొరికాయి..

శుక్రవారం నగర పోలీసులకు పట్టుబడిన నిందితుల ఫోన్‌ను పరిశీలిస్తే ఆశ్చర్యకర విషయాలు బయటపడ్డాయన్నారు. వీరికి ఎవరెవరితో కాంట్రాక్ట్స్ ఉన్నాయనే విషయంతో పాటు సరఫరా దారులు, అమ్మకందారులు, వినియోగదారుల వివరాలు కూడా దొరికాయన్నారు. సేకరించిన వివరాల ఆధారంగా నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలోనిని పలువురు పేర్లతో పాటు గుంటూరుకు చెందిన ఓ యువకుడికి ఈ రాకెట్‌లో ప్రధాన పాత్ర ఉన్నట్లు తాము ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు సీపీ ఆనంద్ వెల్లడించారు...హైదరాబాద్ పబ్‌ల విషయంలో కూడా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.పబ్‌లలో సింథటిక్ డ్రగ్స్ వాడే వారిలో సంపన్నుల పిల్లలతో పాటు ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉంటున్నారని తమవద్ద సమాచారం ఉందన్నారు. సినీ జనాల లింక్‌లు ఇంకా బయటపడలేదని..పూర్తి స్థాయిలో విచారణ తర్వాత ఉఎవరెవరి ప్రమేయం ఉందో తెలుస్తుందన్నారు.

ఎలాంటి టెక్నాలజీ వాడినా చేధిస్తాం...

మత్తు పదార్థాల అమ్మకందారులు రకరకాల అత్యాధునిక పద్ధతులు ఉపయోగించి పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నారని వారి ఆటలు ఇకనుండి సాగవని కమీషనర్ సీవీ ఆనంద్ హెచ్చరికలు జారీ చేశారు. ఏది వాడినా డాక్‌వెబ్‌లోకి వెళ్ళి చూస్తే తెలిసిపోతుందన్నారు.హెచ్‌న్యూను రీయాక్టివేట్ చేయడంతో పాటు ఏ మార్గంలో నగరానికి సరఫరా అవుతున్నాయో గుర్తించడం జరుగుతుందన్నారు గ్యాంగ్‌లపై ఒక రకంగా సిటీ పోలీసులు యుద్ధం ప్రకటించారని ఆయన వెల్లడించారు..

సికింద్రాబాద్ ముత్యాలమ్మ అమ్మవారు దేవాలయంపై దాడి విషయంలో కమీషనర్ అధికారికంగా ప్రకటించారు. నిందితుడు ముంబయ్‌కు చెందిన యువకుడిగా పేర్కొంటూ కరుడుట్టిన మతోన్మాదిగా తన విచారణలో వెల్లడైందన్నారు. ముంబయ్‌కు చెందిన ఆ యువకుడి కుటుంబ సభ్యులను సంప్రదించగా వారు కూడా ఇతనని పట్ల ఏహ్యా భావం ప్రదర్శించారని, గతంలో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు వారే వెల్లడించారని తెలిపారు.కంప్యూటర్ ఇంజనీర్‌గా పనిచేసే ఆ వ్యక్తి తరచుగా ఇలాంటి చర్యలకు పాల్పడుతుండడంతో ఎక్కడా ఎక్కువకాలం పనిచేయలేదని ఆయన తెలిపారు. మతోన్మాదం అనేది మనసులో జీర్ణించుకుపోయిందని, అతను ప్రస్తుతం ఆసుపత్రిలోనే ఉన్నాడన్నారు. కోలుకున్న తర్వాత కేసులో కుట్రకోణం ఏమైనా ఉందా అనే విషయంలో దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్న ప్రభాకర్‌రావు హైదరాబాద్‌లోనే ఉన్నాడనే వదంతులు వ్యాపిస్తున్నాయని అతనిపై లుక్ అవుట్ నోటీస్ ఉందనే విషయం గమనించాలన్నారు. ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తారని ఆయన తెలిపారు. పోలీసులు అతని కోసం ఇంకా గాలింపు చర్యలు చేపడుతూనే ఉన్నారన్నారు.

వరద ముప్పు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

-లక్డీకపూల్‌లో మ్యాన్‌హోల్స్..స్ట్రాం వాటర్ పైప్‌లైన్ల పరిశీలన

-శిథిలమైన వాటి స్థానాల్లో కొత్తవాటిని నిర్మించాలని నిర్ణయం

లక్డీకపూల్ ప్రాంతంలో మ్యాన్‌హోల్స్ పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 25,ప్రభాతవార్త: వరదముప్పును ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. ట్రాఫిక్ అదనపు కమిషనర్ పి.విశ్వప్రసాద్, జిహెచ్ఎంసి , జలమండలి అధికారులతో కలిసి లకడికాపూల్ ప్రాంతంలో పర్యటించారు. ఈసందర్భంగా టెలిఫోన్ భవన్‌వైపు వెళ్లే మార్గంలో ఉన్న ద్వారకాహోటల్ పరిసరాల నుంచి మెహదీపట్నం వైపు వెళ్లే మార్గంలో ఉన్న లక్కీరెస్టారెంట్ వరకు జలమండలికి చెందిన ఎయిర్‌టెక్ మెషిన్‌తో వరుసగా మ్యాన్‌హోళ్లను పరిశీలించారు. స్ట్రాం వాటర్ పైప్‌లైన్లలో పేరుకుపోయిన పూడికను తొలగించినా పరిష్కారం కాని సమస్య అని దశాబ్దాల క్రితం నిర్మించిన వరదనీటి పైప్‌లైన్లు, కాలువలు పూర్తిగా శిథిలమైనట్లు గుర్తించారు.లక్డీకపూల్ మెట్రో పిల్లరు 1211 వద్ద బ్లాక్‌అయిన స్ట్రాం వాటర్ పైప్‌లైన్, అలాగే లక్డీకపూల్ నుంచి మెహదీపట్నం వైపు వెళ్లే వంతెన ముందు భాగంలో శిథిలమైన పైపులైన్ స్థానంలో కొత్తగా పైప్‌లైన్ నిర్మించాలని నిర్ణయించారు. ఈసందర్భంగా అప్పటికప్పుడు జిహెచ్ఎంసి కమిషనర్‌తో మాట్లాడి కొత్తలైన్ల ఏర్పాటుపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన కొత్తపైప్‌లైన్లు నిర్మించాలని వారం రోజుల్లో పనలు ప్రారంభించేలా సన్నాహాలు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా నగరంలోని వరద ముప్పు తీవ్రంగా ఉన్న 30ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి వచ్చే వర్షాకాలం నాటికి అక్కడ సమస్య తలెత్తకుండా చూడాలని నిర్ణయించారు. వర్షం వస్తే లక్డీకపూల్ చైరస్తాలో వరదనీరు నిలిచిపోయి దుకాణాల్లోకి చేరుతుందని ఎట్టకేలకు వరద ముప్పు తొలగించేందుకు జరగుతున్న ప్రయత్నాలపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

కుక్కల బెడద నివారణకు స్టెరిలైజేషన్ చేపట్టాలి : కమిషనర్ ఇలంబర్తి

-కుక్కల దాడిగ్భ్రాంతి కలిగిస్తోంది

-జంతు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్

వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ ఇలంబర్తి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: నగరంలో కుక్కల బెడద నివారణకు స్టెరిలైజేషన్ అధిక సంఖ్యలో చేపట్టాలని జీహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ నాగోల్ డివిజన్ ఫతుల్లగూడ జంతు సంరక్షణ కేంద్రాన్ని, డాగ్ క్యాచింగ్ వెహికల్, కుక్కల ఆపరేషన్ థియేటర్, పెంపుడు కుక్కల క్రిమిటోరియం, సిఅండ్‌డి ప్రాసెసింగ్ ప్లాంట్‌లను కమిషనర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. కుక్కలను పట్టుకునే వాహనాలు రోజుకు ఎన్ని కుక్కలను పట్టుకుంటున్నారు, రోజుకు ఎన్నింటికి స్టెరిలైజేషన్ జరుగుతున్నాయని కమిషనర్ ఇలంబర్తి చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్‌ను అడిగారు. స్టెరిలైజేషన్ చేసిన కుక్కల వివరాలు, జోన్‌లోని సర్కిల్ వారీగా పట్టుకున్న కుక్కల వివరాలను డాక్టర్ వకీల్ కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్కిల్ వారీగా వెహికల్ ఉన్న నేపథ్యంలో ఎక్కువ మొత్తంలో పట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కుక్కల బెడద, కుక్కకాటు నివారణకు శస్త్రచికిత్సలు చేసినప్పుడు మాత్రమే ఫలితాలు ఉంటాయన్నారు. అందుకు రోజువారీగా సమీక్షించి అధిక సంఖ్యలో కుక్కలను పట్టుకునే విధంగా క్షేత్రస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయాలన్నారు. డాగ్‌క్యాచర్‌లకు సెట్లను అందజేయాలని సూచించారు. పెట్‌డాగ్‌ల క్రిమిటోరియం పరిశీలించి నెలకు ఎన్ని జరుగుతున్నాయని నిర్వాహకులను అడుగగా నెలకు సుమారు 30 నుండి 35 వరకు క్రిమిటోరియం చేస్తున్నట్లు వారు కమిషనర్‌కు వివరించారు. నగరంలో పిల్లలు, ప్రజలపై వీధికుక్కలు దాడి చేసే సంఘటనలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయని అది ఆమోదయోగ్యం కాదని, అటువంటి సంఘటనలు నివారించడానికి అవసరమైన అన్ని చర్యలు ఆదేశించారు. లండన్, న్యూయార్క్, సింగపూర్ వంటి ఇతర నగరాల విధానాలు, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌లను అధ్యయనం చేసి వీధి కుక్కల జనాభాను ఎలా సమర్థవంతంగా నిర్వహిస్తారో అర్థం చేసుకోవాలని సూచించారు.అనంతరం కమిషనర్ భవన నిర్మాణ వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ యూనిట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా 500 టన్నుల కెపాసిటీ గల నాలుగు భవన నిర్మాణ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి కమిషనర్‌కు వివరించారు. రాంకీ ద్వారా జీడిమెట్ల, ఫతుల్లగూడలలో ఏర్పాటు చేయగా, సోమా శ్రీనివాస్‌రెడ్డి ద్వారా శంషాబాద్, తూముకుంటలలో యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిషనర్‌తో పాటు ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్‌కేశవ్‌పాటిల్, హెల్త్ అడిషనల్ కమీషనర్ పంకజ, జోనల్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రంజిత్, ఉపకమిషనర్ తిప్పర్తి యాదయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నరకయాతన..ఏదీ నియంత్రణ?

-రెండు కిలోమీటర్లు వెళ్లేందుకు గంటన్నర సమయం

-విలువైన సమయం వృధా.. పడిపోతున్న వాహనాల మైలేజీ

-తీవ్రతరంగా ట్రాఫిక్ రద్దీ

-చోద్యం చూస్తున్న యంత్రాంగం

హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్తః మహానగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. ఎన్ని ఆకాశమార్గాలు నిర్మించినా ఫలితం ఉండటం లేదు. రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయి గంటల కొద్దీ ట్రాఫిక్ ఆగిపోతున్నా ఒక్క ట్రాఫిక్ పోలీసు రోడ్లపై కనిపించడం లేదు. కనిపించినా కేవలం ట్రాఫిక్ పెండింగ్ ఛలాన్ల తనిఖీలకు పరిమితం అవుతున్నారు.దీంతో ట్రాఫిక్ సమస్యలు నరకప్రాయంగా మారుతున్నాయి. ఉద్యోగాలు, వ్యాపారాలు ముగించుకొని ఇంటికి చేరాలంటే పద్మవ్యూహాన్ని ఛేధించినంతగా శ్రమించాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది. ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి వాహనదారులకు నరకాన్ని చవిచూపిస్తున్నాయి. ట్రాఫిక్ పోలీసులు అంటే కేవలం చలాన్‌లు విధించడం, ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయడం.. తప్ప ట్రాఫిక్ చిక్కులను తప్పించేవారు కాదనేంతగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నగరం లో నిర్ధిత సమయంలో రాకపోకలు సాగించాల్సి వాహనాలు ఇష్టానుసారంగా తమ ఇష్టమైన సమ యంలో నగర రోడ్లపైకి వస్తున్నాయి. దీనికి తోగు కొన్ని ప్రాంతాల్లో భారీ వాహనలు రోడ్లపైనే నిలపు తుండడంతో ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. ట్రాఫిక్ జామ్‌లను నివారించాల్సిన ట్రాఫిక్ పోలీసులు కేవలం ఆయా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రధాన రహదారిపై అడ్డంగా భారీగేట్లు పెట్టి ఛలాన్‌లు విధించడం, డ్రంగ్ అండ్ డ్రైవ్ తనిఖీలే పనిగా పెట్టుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్ని ప్రయత్నాలను చేసినా ట్రాఫిక్ సమస్యలకు మాత్రం పరిష్కారం లభించడం లేదు. నగరంలో అందు బాటులో మెట్రో రైళ్లు, ఎంఎంటిఎస్ రైళ్లు, ప్రధాన కూడళ్లలో ఫ్లైఓవర్లు ఉన్నా కూడా ఫలితం దక్కడం లేదు. చాలా వరకు ప్రధాన రోడ్లన్ని వాహనాలతో నిండిపోయి గంటలకొద్దీ ట్రాఫిక్ నిలిచిపోతున్నా ఒక్క ట్రాఫిక్ పోలీసు రోడ్లపై కనిపించడం లేదనే ఆరోపణలు మూటగట్టుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి గమ్యస్థానాలు చేరుకోడానికి రెండు, రెండున్నర గంటల పాటు ఇబ్బందులు పడకతప్పడం లేదు. వాహనాలు రెండు కిలోమీటర్లు వెళ్లేందుకు కనీసం గంటన్నర సమయం పడుతుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దీంతో వాహనాల విలువైన సమయం వృథా కావడంతో పాటు గమ్యం చేసేవరకు రోడ్ల వాహనాల ఇంజన్ ఆన్‌లో ఉండడంతో పెట్రో డీజిల్ ఆవిరైపోతున్నాయి. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తన కాన్వాయ్ కోసం ట్రాఫిక్‌ను ఆపొద్దని పెద్ద మనస్సుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెబు తున్నారు. ఇదే సమయంలో ట్రాఫిక్ నియంత్రణ కు పోలీసులు ప్రణాళిక రూపొందించకపోవిడంపై పెద్దఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.

గతంలో ఎన్నడూలేనంతగా..

నగరంలో నిత్యం కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతుంటాయి. అవన్నీ రెండు మూడు గంటల్లోపు సాఫీగా మారతాయి.ఇటీవల ఎన్నడూ కనిపించని ట్రాఫిక్ సమస్య ఇటీవల తీవ్ర రూపం తలెత్తుతోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏ మార్గంలో వెళ్లినా కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయి కనిపించాయి. మాదాపూర్- జూబ్లీ హిల్స్- బంజా

రాహిల్స్, మెహిదీపట్నం- మాసాబ్ ట్యాంక్, అసెంబ్లీ-అబిడ్స్, హబ్సిగూడ-నాచారం, తదితర ప్రాంతాల్లో సాయంత్రం వరకు ట్రాఫిక్ నిలిచిపోతోంది. అమీర్‌పేట్-పంజాగుట్ట-ఖైరతాబాద్-లక్డీకాపూల్, మలక్‌పేట్-దిల్‌సుఖ్‌నగర్, మెట్టు గూడ- తార్నాక-ఉప్పల్-మేడిపల్లి, బేగంపేట్- రసూల్‌పురా- సికింద్రాబాద్- మినిస్టర్‌రోడ్, బేగంబ జార్- చార్మినార్ లాంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ లు నిత్యకృత్యం అయ్యాయి. ఈ రోడ్లపై ప్రయాణిం చాలంటే వాహనదారులు జంకుతున్నారు. సాయం త్రం ఆరు గంటలు దాటితే దాదాపు రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. గతం లో పండుగలు, ఆదివారాలలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు. కాని ఇప్పుడు దానికి భిన్నంగా త యారైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో ట్రాఫి క్ ఇబ్బందులు ఏర్పడినా అవి గంట సమయంలోనే సాఫీగా మారతాయి. వర్షాకాలం వస్తే మాత్రం ఎప్ప టికి ట్రాఫీక్ క్లీయర్ అవుతుందో చెప్పలేని పరిస్థితి.

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ల సంఖ్య పెంచినా....

నగరలో ట్రాఫిక్ జామ్‌లను నియంత్రించడానికి అధికారులు కొన్ని చర్యలు తీసుకున్నప్పటికి ఆశించిన స్థాయిలో ఫలితాలు దక్కలేదు. గతంలో నగర వ్యాప్తంగా 18 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లు ఉండగా వాటిని 31కి పెంచారు. ట్రాఫిక్ పోలీసుల సంఖ్య కూడా దాదాపు 3వేలకు పైగానే ఉంది. అయినప్పటికి ఫలితం అంతంత మాత్రమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడం కోసం అధికారులు రాత్రి 11 గంటల వరకు వ్యాపారాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాని అమలు జరుగడం లేదు. భారీ వాహనాలు, ప్రైవేట్ బస్సులు నగరంలోకి ప్రవేశించడానికి నిర్ధేశిత సమయంలో మాత్రమే అనుమతి ఉంది. కాని సమయంతో పనిలేకుండా యధేచ్ఛగా తిరుగుతున్నాయి.అంతేకాకుండా రోడ్డుపక్కన నిలుపుతుండడంతో ప్రధానరోడ్లలో ట్రాఫిక్ జామ్‌కు కొన్నిచోట్ల కారణమవుతున్నాయి. కొన్ని హోటల్స్, బార్‌లు, వైన్‌షాపుల ముందు రోడ్లపైనే ద్విచక్ర వాహనాలు నిలిపి కోసుగోలు చేస్తుండడంతో ఇతర వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈ వ్యాపారుల వద్ద ట్రాఫిక్ పోలీసులు మామూళ్ళు వసూల్ చేస్తున్నట్లు సమాచారం.

ఇలా చేస్తేనే ఫలితం..

-ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తన కాన్వాయ్ కోసం ఎక్కువ సేపుట్రాఫిక్‌ను ఆపొద్దనడం ద్వారా సమస్యను సిఎం గుర్తించారు. కానీ ట్రాఫిక్ విభాగం మాత్రం పట్టించుకోవడం లేదు. మహానగరంలో మూడువేల మంది ట్రాఫిక్ సిబ్బంది ఉన్నా కనీసం 200 మంది కూడా రోడ్లపై కని పించడం లేదు.

-ట్రాఫిక్ విభాగంలో ట్రాఫిక్‌పై అవగాహన ఉన్న అధికారులను నియమించాలి.

-కొన్ని జంక్షన్లను, మలుపులను విస్తరించాలి.

- ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు ఛలాన్‌ల వసూల్‌లపై దృష్టిసారిస్తున్నారు.కింది స్థాయి సిబ్బందికి రోజువారి టార్గెట్‌లను విధించడం వల్ల వారు ఛలాన్‌లు విధించడంపైనే దృష్టి సారిస్తున్నారు.

- వాహనాలకు అడ్డుగా వెళ్లి వాహనాలను నిలిపి పెండింగ్ ఛలాన్లు పరిశీలిస్తున్న తీరులో వెనుక నుండి వచ్చే వాహనాలను నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య సమస్య ఏర్పాడుతోంది.

- ప్రతి చౌరస్తాల్లో ట్రాఫిక్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలి.

- ప్రతి చౌరస్తాలో సిగ్నలింగ్ వ్యవస్థ పనిచేసేలా చూడాలి,

-జిబ్రాక్రాసింగ్ లైన్లు ఏర్పాటు చేయాలి.మొబైల్ ట్రాఫిక్ వాహనాలను అందుబాటులో ఉంచాలి.

-పుట్‌పాత్‌లు అక్రమణలు గురికాకుండా చూడాలి. అక్రమ పార్కింగ్‌లపై చర్యలు తీసుకోవాలి.

-కొన్ని బిర్యాని సెంటర్‌లు, బార్‌లు, వైన్స్‌ల వద్ద ట్రాఫిక్ పోలీసులు వసూల్‌కు పాల్పడుతుండడం వల్ల ఇక్కడి ట్రాఫిక్‌ను నియంత్రించడంలో వెనుకంజ వేస్తున్నారు. వాటిపట్ల కఠినంగా వ్యవహరించాలి.

నయాపైసా ఖర్చు రాని సిపిఎస్ రద్దు చేయాల్సిందే

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు రద్దు చేశాయి

-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్థిత ప్రజ్ఞ వినతి

హైదరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా సామాజిక భద్రత లోపిసఉన్న, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా భారంగా మారనున్న కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం విధానం పట్ల, శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్సన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ సవివరంగా వివరించారు. ఇటీవల కాంగ్రెస్ పాలిత ప్రాంతాలు రాష్ట్రాలైన రాజస్థాన్, ఛత్తీస్గడ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగుల భవితను భద్రత చేకూర్చాయన్నారు. రాజస్థాన్‌లో వెయ్యికి పైగా రిటైర్ అయిన సీపీఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ విధానాన్ని తీసుకుంటున్నారని, పాత పెన్షన్‌తో రాష్ట్రానికి ఆర్థికభారం లేదని పైగా ఇప్పటివరకు సిపిఎస్ ఉద్యోగుల తమ ఎన్‌పిఎస్ ట్రస్ట్‌లో ఉన్న పెన్షన్‌నిధి రాష్ట్రానికి వస్తుందని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తే ఎల్బీ స్టేడియంలో 2,00,000 కుటుంబాలతో ధన్యవాదాలు తెలియజేస్తామని గంగాపురం స్థితప్రజ్ఞ తెలిపారు సీపీఎస్ విధానం రద్దు చేసి దక్షిణ భారతదేశంలో మొదటి రాష్ట్రం కావాలని సీపీఎస్ ఉద్యోగ కుటుంబాలు ఎదురు చూస్తున్నాయని, ఓట్ ఫర్ ఓపిఎస్ ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్‌లు కోరారు.

ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్

నెక్లెస్ రోడ్డులో జరిగిన ఫిట్ ఇండియా ఫ్రీడం రన్ 5.0లో పాల్గొన్న అధికారులు.

బేగంపేట అక్టోబరు 25,ప్రభాతవార్త

పటిష్టభారత్,ఆరోగ్య భారత్ లక్ష్యం కోసం ఫిట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 5.0 ఎన్ ఎస్ ఎస్ ఓ (ఎఫ్ ఓ డి) ఆధ్వర్యంలో శుక్రవారం సంజీవయ్య పార్క్ వద్ద నెక్లెస్ రోడ్డులో ఈ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమ

ప్రజలంతా తడి,పొడి చెత్తను వేరుచేసి ఆటోల్లో వేయండి

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని హైదర్షాకోట్‌లో చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర.

నార్సింగి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : ప్రజలంతా తమ ఇళ్లలోనే తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోలలో వేయాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో, 4,5,6 డివిజన్ల పరిధిల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్‌తో కలిసి కమీషనర్ ప్రజలకు తడి,పొడి చెత్త వేరు చేయాలని అవగాహన కల్పిస్తూ బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లు, ఇంటి పరిసరాలలో చెత్త, నీరు నిలువ ఉండకుండా చూడాలని తెలిపారు. చెత్త, నీరు ఉన్నచోటనే వ్యాధి కారకాలైన దోమలు, ఈగలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, బోధకాలు, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. పరిశుభ్రతను పాటించే వారు 90.శాతం వ్యాధులకు దూరం అవుతారన్నారు. కార్పోరేషన్ పరిధిలోని ప్రజలంతా పరిశుభ్రతను పాటించాలని కమీషనర్ శరత్‌చంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మల్లేష్, కృష్ణ, లక్ష్మీ నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

గృహకల్ప కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

నిజాంపేట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప కాలనీకి టిఎస్ఆర్‌టిసి బస్సుసౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్‌రెడ్డిని గృహకల్ప కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో ఎదుర్కొంటున్న బస్సు సమస్య గురించి చెప్పడం జరిగింది. వెంటనే ఆయన స్పందించి సంబంధిత డిపో మేనేజర్‌తో చరవాణి ద్వారా మాట్లాడడం జరిగింది. కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూకట్‌పల్లి డిపో మేనేజర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. రాజీవ్‌గృహకల్ప కాలనీతో పాటు పరిసరకాలనీలలో దాదాపుగా 30 వేల కుటుంబాలు నివాసం ఉన్నప్పటికీ ముఖ్యంగా విద్యార్థులు, వికలాంగులు, వృద్ధులు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సు కోసం కాలినడకన దాదాపు అరకిలోమీటర్ పైనే రావలసిన అవసరం ఏర్పడుతుందని తెలిపారు. కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్, పలు డివిజన్‌ల అధ్యక్షులు సరళలక్ష్మణ్, పితాని శ్రీనివాసులు, సరితారెడ్డి, రాణి, సుమతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలి

బేగంబజార్,అక్టోబర్ 25 ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలంటే వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని ట్రాన్స్‌కో బేగం బజార్ డివిజనల్ ఇంజనీర్‌గాపదవి భాద్యతలు చేపట్టిన మహ్మద్ పర్హాత్ అలీ తెలిపారు.డిఇ గా కొనసాగిన నెహ్రూ బదిలీ కావడం తో ఆయన స్థానంలో డి.ఇ టెక్నికల్‌గా కొనసాగిన పర్హాత్‌అలీ బేగంబజార్ డిఇగా బదిలీపై వచ్చారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంబజార్, సీతారాంపేట్,ట్రూప్‌బజార్ ఎడిఇ పరుధుల్లోని 9తొమ్మిది సెక్షన్లలోని ట్రూప్‌బజార్,పుత్లీబౌలి, సుల్తాన్‌బజార్,కార్వాన్, దత్తాత్రేయనగర్,సీతారాంబాగ్,ఫీల్‌ఖానా,చుడీబజార్,సీతారాంపేట్ సెక్షన్ల పరుధులోని వినియోగదారులు సకాలంలో తమ విద్యుత్ బిల్లులతోపాటు బకాయిలను చెల్లించాల ని కోరారు. విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తాననన్నారు. అంతేకాకుండా దీపావళి పండుగను పురస్కరించుకుని వ్యాపారులకు,గృహ విద్యుత్ వినియోగదారులకు మెరుగైనసేవలు అందించేందుకు గాను ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రహదారులల్లో అడ్డదిడ్డంగా ఉన్నవిద్యుత్ వైర్లను కూడా సరి చేయడం జరుగుతుందన్నారు.వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులతోపాటు తమ బకాయి బిల్లులను కూడా చెల్లిం చాలని డి.ఇ మహ్మద్ పర్హాత్‌అలీ కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను కళా గురువులందరికీ అందేలా కృషి చేయాలి

-కళాబంధు డాక్టర్ అనూహ్యారెడ్డి

ప్రసంగిస్తున్న కళాబంధు, సేవారత్న, సిటీ, టీవీ సీరియల్ నిర్మాత డాక్టర్ జి.అనూహ్యారెడ్డి

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను కళా గురువులందరికీ అందేలా కృషి చేయాలని కళాబంధు, సేవారత్న, సిటీ, టీవీ సీరియల్ నిర్మాత డాక్టర్ జి.అనూహ్యారెడ్డి అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో చినుకు కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, కవి, విశ్లేషకులు పిఎన్.మూర్తి అధ్యక్షతన కళాగురువుల సమావేశం జరిగింది. డాక్టర్ అనూహ్యారెడ్డి మాట్లాడుతూ ఆరవై ఏళ్ళు దాటిన వృద్ధాప్య కళాకారులందరికీ పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని కళావేదికలను గుర్తింపు కలిగిన కళా సంస్థలకు వారి ప్రదర్శనలకు ఉచితంగా ఇవ్వాలని, ప్రతి జిల్లాల్లో కళావేదికలను నిర్మించాలని, కళాగురువులకు ప్రతి నెల రూ.15వేల పారితోషికం ఇవ్వాలని, సంగీత, నృత్యకళలలో ఉచితంగా శిక్షణ ఇప్పించాలని సమావేశం తీర్మానించింది. త్వరలోనే కళాకారుల శోభాయాత్ర నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీర్మాణాలను అందించాలని నిర్ణయించింది. కార్యక్రమంలో బిల్డప్‌షాట్ సిఈఓ నవీన్ కృష్ణ గోసల, తెలుగువెలుగు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, సినీ నిర్మాత శ్రీరామ్‌దత్తి తదితరులు పాల్గొన్నారు.

వినిపించే పాటకు కనిపించని మహా కవి గోపి : బుద్ధప్రసాద్

రవీంద్రభారతి, అక్టోబరు 25 ప్రభాతవార్త : వినిపించే పాటకు కనిపించని సినీసాహిత్య రంగంలో మహనీయ కవి మైలవరపు గోపి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. రాముడు పుట్టిన దేశం, రఘురాముడు ఏలిన రాజ్యం; ప్రజలకు శాంతి సౌఖ్యం కలిగించే దేశమేదేశం; బాసినభావం విడనాడి ఏజాతి నిలుచునే అది జాతి; ఇదిగో దేవుడు చేసిన బొమ్మ వంటి ఎన్నో పాటలతో గొప్పభావన వ్యక్తం చేశారని, సినీసాహిత్యానికి కావ్యగౌరవం కలిగించిన మహోన్నతవ్యక్తి అని కొనియాడారు. తెలుగు సినీగేయానికి జాతీయ అవార్డులతోనే ఆనందపడుతున్న మనకు అంతర్జాతీయస్థాయిలో ఆస్కార్ అవార్డు రావడం భారతదేశ, తెలుగురాష్ట్రాలకే గర్వకారణమన్నారు. అలాంటి సినీగీత రచయితకు మనసా కవ్వించకే నన్నిలా.. శీర్షికన సంగీత విభావరితో స్వరనీరాజనం కావించి శారద ఆకునూరిని వివిధ సేవలను ఎంతగానో అభినందించారు. సత్కారాలే కాక సత్కార్యాలు నిర్వహించే వ్యక్తి వంశీరామరాజు అని ఆయన సేవలను కొనియాడారు. వంశీ ఇంటర్నేషనల్ ఇండియా, శారద ఆకునూరి అమెరికా సంయుక్త ఆధ్వర్యంలో ప్రఖ్యాత సినీగేయ రచయిత మైలవరపు గోపికి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మనసా కవ్వించకే నన్నిలా.... శీర్షికన సంగీత

గానకోకిల శారదను సత్కరిస్తున్న బుద్ధప్రసాద్, నరసింహారావు, సుచిత్ర, వంశీరామరాజు తదితర అతిథులు

విభావరితో ప్రముఖ గాయని ఆకునూరి శారద, బృందం సమర్పణలో ఆణిముత్యాల్లాంటి అలనాటి సినీగీతాలను వర్ధమాన గాయకులు సుమధురంగా ఆలపించి స్వరనీరాజనం కావించి సంగీతప్రియులకు వీనులవిందు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండలి బుద్ధప్రసాద్, విశిష్ట అతిథులుగా రేలంగి నరసింహారావు, సుచిత్ర చంద్రబోస్, మైలవరపు వెంకన్న, వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ శిరోమణి వంశీరామరాజు, అనంత్, శైలజ తదితరులు పాల్గొని ప్రసంగించి గానకోకిల శారద ఆకునూరిని ఘనం గా సత్కరించి ఎంతగానో అభినందించారు. రామరాజు స్వాగతోపన్యాసంలో వంశీ సంస్థ ప్రస్థానాన్ని సవివరపరిచారు.

సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లేటర్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త

సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఖాజా అహ్మదుద్దీన్ అహ్మద్ వైద్య చికిత్స కోసం లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లేటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఖరీదైన వైద్యం పొందేందుకు సిఎంఆర్ఎఫ్ ఉపయోగపడుతుందన్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులు సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కోరారు.

మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో పర్యటిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,అక్టోబరు 25 ప్రభాతవార్త :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలో శుక్రవారం హోలియా దాసరి సంఘం కమిటి ప్రతినిధులతో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు.కొత్త కమ్యూనిటీ హాల్ కోసం జిహెచ్ఎంసి అధికారులతో ఆయన చర్చించారు.కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్,కిరణ్,దేవులపల్లి దాసు,తలారి చిన్న,శ్రీ కాంత్ రెడ్డి,దాసు,గణేష్ ముదిరాజ్, కిషన్,శంకర్,నిహాల్ యాదవ్,పాండు యాదవ్,అమర్, రమేష్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమానికి ప్రజలు సహకారాన్ని అందించాలి

- చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న

సమావేశంలో పాల్గొన్న చార్మినార్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న,డిఎంసిలు,అధికారులు

చార్మినార్,అక్టోబరు 25 ప్రభాతవార్త :

హైదరాబాద్ నగరాన్ని చెత్త రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమానికి ప్రజలు తమ పూర్తి సహకారాన్ని అందించాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న కోరారు.పాతబస్తీ చాంద్రాయణగుట్ట నర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ 2024 కార్యక్రమంపై జోనల్ కమిషనర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిహెచ్ఎంసి స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ యశస్విని సమావేశంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంపై ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రతీ రోజు పర్యటిస్తూ పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మలక్‌పేట్, సంతోష్‌నగర్, చార్మినార్,ఫలక్‌నుమా,రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు జయంత్,శైలజ,సురేందర్,సరిత,అరుణ కుమారి, రవి కుమార్,డిసి శంకర్ సింగ్,ఎఎంహెచ్‌వోలు,శానిటరీ సూపర్ వైజర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ విజేతలు జనప్రియ, ఆర్మీ పబ్లిక్ స్కూల్

-ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

హైదరాబాద్, అక్టోబరు 25,ప్రభాతవార్త:

ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్ 2024 ఎడిషన్‌లో 11వ రోజు ఉత్కంఠభరితంగా కొనసాగింది. గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం జరిగిన బాలుర అండర్ 10 హ్యాండ్‌బాల్‌ఫైనల్‌లో విజ్ఞాన్‌ట్రీ స్కూల్‌పై విజయం సాధించి జనప్రియ స్కూల్ ట్రోఫీ కైవసం చేసకుంది. బొల్లారం ఆర్మీ పబ్లిక్ స్కూల్ జట్టు బాలిక అండర్ 14 వాలీబాల్ ఫైనల్లో విజ్ఞాన్స్‌బోట్రీ స్కూల్‌ను ఓడించింది స్వర్ణం గెలిచింది. దిక్రిక్‌ప్లానెట్ స్కూల్ విద్యార్థులు స్విమ్మింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన చూపెట్టారు. హర్షిత వర్మ భూపతి రాజు, తేజరామ్ సామినేని వరుసగా అండర్ 16బాలికల, బాలుర 100మీటర్ల బటర్‌ఫ్లైస్టోక్‌లో విజేతలుగా నిలించారు. బాస్కెట్‌బాల్‌లో బాలికల అండర్ 14 పుట్‌బాల్, హ్యాండ్‌బాల్‌లో బాలుర అండర్ 16, అండర్ 18 సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగి తుదిదశకు చేరుకున్నాయి. కోట్లవిజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో అండర్ 17 బాలి కల కబడ్డీ పోటీలు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ప్రస్తుతం నిజాంపేట్‌కు చెందిన విజ్ఞాన్‌బోట్రీ స్కూల్ తమ పతక పరంపర కొనసాగిస్తూ అగ్రస్థానాన్ని నిలుపుకుంది. ఈఏడాది హైదరాబాద్ ఎడిషన్ ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్‌లో 920 పాఠశాల నుంచి 23వేలమంది విద్యార్థులకు 22 క్రీడా విభాగాల్లో పోటీపడుతుండగా ఈనెల 28వరకు పోటీలు జరగనున్నాయి.

డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి అభినందనీయురాలు

-ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మిలను సత్కరిస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త:

కవయిత్రిగా, రచయిత్రిగా ఇప్పటికీ సాహితీసేవ చేస్తున్న డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి అభినందనీయురాలని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. సాహితీ జిగీష సాహితీ సాంస్కృతిక సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సాహితీ జిగీష వ్యవస్థాపకులు డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి సహస్రపూర్ణ చంద్ర దర్శనోత్సవం సభ శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కెవి.రమణాచారి డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మిలను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ సభలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, సాహితీ జిగీష వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ లలితవాణి, అధ్యక్ష,ఉపాధ్యక్షులు బండారుపల్లి రామచంద్రరావు, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'ప్రహ్లాదచరిత్ర' అంశంపై 'సాహితీ ప్రభాస' ఎం.దత్తాత్రేయ శర్మ, శ్రీకృష్ణకుచేల అంశంపై ఆచార్య టి.పతంజలి, 'గజేంద్ర మోక్షం' అంశంపై ఆచార్య పివి.ఉమా శశి ప్రసంగించారు.

పోలీసునంటూ ఆటో డ్రైవర్ లూటీ

పోలీసులు అదుపులో న్యూడో పోలీసు

అల్వాల్, అక్టోబరు 25 ప్రభాతవార్త: ఆటో డ్రైవర్‌ను సూడో పోలీసు లూటీ చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండు రోజులు క్రితం జరిగిన ఘటనలో నిందితుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రెండు రోజులు క్రితం అర్ధరాత్రి ఆటో డ్రైవర్ నవీన్ నాయక్ ఇంటికి వెళుతుండగా కానాజీగూడా వద్ద ఓ వ్యక్తి అటకాయించి ఆటోను ఆపాడు. పోలీసు అని పేర్కొన్న అతను ఆటో డాక్యుమెంట్స్ ఎక్కడ అని ప్రశ్నించడంతో పాటుగా డ్రస్ ఎందుకు వేసుకోలేదన్నాడు. బాధితుడు సమాధానం చెప్పేలోపు అతనిపై దాడి చేసి జేబులో ఉన్న 22వేలు నగదు దోచుకున్నాడు. ఆటో డ్రైవర్ అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరపగా వెంకటాపురంకు చెందిన నరేష్ సూత్రదారిగా గుర్తించారు. నిందితుడిని శుక్రవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. రెండు వేలు నగదుతో పాటుగా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే

-టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

-జిల్లా కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ

ముషీరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా స్పష్టం చేశారు. శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమ పోస్టర్‌ను టీడీపీ నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ 1982లో ముషీరాబాద్‌లోని రామకృష్ణ స్టూడియోలో తెలుగుదేశం పార్టీ స్థాపన జరిగిందని, ఆనాటి నుండి పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేపట్టిన కార్యక్రమాల వల్లనే మూడు సార్లు క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాద్‌కు అవార్డులు అందాయని అన్నారు. నేడు హైదరాబాద్ 20 నుండి 30 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి పొందటానికి కారణం ఆనాడు చంద్రబాబు నాయుడు ముందుచూపుతో హైటెక్ సిటీని రూపొందించటమేనని తెలిపారు. తెలంగాణ సుభిక్షంగా ఉండటానికి కారణం చంద్రబాబు నాయుడేనని, టీడీపీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రజల్లోకి తీసుకువెళ్లి,

సభ్యత్వ నమోదు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

తెలుగుదేశం పార్టీలోకి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరతామని అన్నారు. తెలుగుదేశం పిలుస్తోంది రా, కదలిరా అనే నినాదంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, శ్రీపతి సతీష్, ఎం.కే.బోసు, ఎం.రాజు, గౌరీ శంకర్‌యాదవ్, కట్ట రాములు, భవాని శ్రీనివాస్, ఎ.బి.ఆర్.మోహన్, జాకబ్, బాల నర్సింలు, భానుప్రకాష్, కిరణ్, మేడిపల్లి శ్యాంసుందర్, పి.వారబాబు, విఠల్, బి.రాజు, మహిళా నాయకులు శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

పద్యనాటక కళాకారుల కృషే నాటకాలకు రాణింపు

-విశ్రాంత న్యాయమూర్తి నాగమారుతీశర్మ

రవీంద్రభారతి, అక్టోబరు 25 ప్రభాతవార్త :

ప్రతీఒక్క పద్యనాటక కళాకారుడి ఆయా పాత్రల్లో నటనా వైభవం, కృషే ఆ నాటకం రక్తికట్టి రాణించడానికి కారణమని విశ్రాంత న్యాయమూర్తి నాగమారుతీశర్మ అన్నారు. గ్రామీణ గ్రామికులకు, ప్రజలకు పౌరాణిక పద్యనాటకాలపట్ల మక్కువ ఎక్కువని, గొప్పగా ఆదరిస్తారని, వారికి చదువు రాకపోయినా వచ్చిన వారితో పద్యాలను కంఠస్థం చేసి నాటకప్రదర్శనలు ఉత్సాహంగా ప్రదర్శించేవారని జవహర్ బాలభవన్ పూర్వ డైరెక్టర్ రసమయి డా. ఎం.కె.రాము అధ్యక్షోపన్యాసంలో అన్నారు. సాంఘిక నాటకాలు వేయడం సులువు అభినయం వస్తేచాలని, కానీ పద్యనాటకాలు చాలా కష్టమని, ఆయా రాగాలు, వాటి వాడకం తెలియాలని చెప్పారు. పౌరాణిక పద్యనాటకాల్లో హార్మోనియం చాలా ముఖ్యమని అదిలేకపోతే రక్తికట్టదు రాణించదని, ప్రతీ సన్నివేశాన్ని కళ్లకుకట్టినట్లు చేయడం హార్మోనియం కళాకారుడితేనని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కల్పనా కళానికేతన్ ఆధ్వర్యంలో రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని డా. ఎం.కె.రాము సభాధ్యక్షతన గురుపంచక వందన పౌరాణిక పద్యనాటకోత్సవాన్ని పురస్కరించుకొని

శ్రీకృష్ణరాయబారం పౌరాణిక పద్యనాటకంలో ఒక దృశ్యం

జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగమారుతీశర్మ, విశిష్ట అతిథులుగా భార్గవశర్మ, నాగభూషణం, శ్రీనివాసరావు, డా. పులిగడ్డ హనుమంతరాయశర్మ, సంస్థ అధ్యక్షుడు దొంతి జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొని నేటి సాంస్కృతిక కార్యక్రమాల్లో జంగయ్యగౌడ్ నిర్వహణలో శ్రీకృష్ణరాయబారం (శయనదృశ్యం) పద్యనాటకం, హనుమంతరాయశర్మ హనుమంతుడి భక్తిగీతాలు, గడ్డంలాలయ్య ఆధ్వర్యంలో సినీసంగీత విభావరిలో పాల్గొన్న కళాకారులతోపాటు కళాకారులు ఎం.భాస్కర్‌రావు, బి.పరమేశ్వర్, ఎం.రమణాచారిలను ఘనంగా సత్కరించారు.

పూల వ్యాపారులకు ట్రాఫిక్‌పై అవగాహన

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ ఏసీపీ డి.ధనలక్ష్మి,

మెహిదీపట్నం, అక్టోబర్ 25, ప్రభాతవార్త :

దీపావళి పండుగను పురస్కరించుకొని గుడిమల్కాపూర్ పి.ఇంద్రారెడ్డి పూల మార్కెట్‌లోని వ్యాపారులకు శుక్రవారం మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సౌత్ వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ డి.ధనలక్ష్మి, ఇన్‌స్పెక్టర్ అంజయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై వ్యాపారులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించడంతో పాటు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి.ధనలక్ష్మి మాట్లాడుతూ..గుడిమల్కాపూర్‌లో కూరగాయల, పూల మార్కెట్‌లు ఉండడంతో మార్కెట్ రహదారులన్ని రద్దీగా మారుతుండడంతో పాటు పండుగల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తెలుత్తుతున్నాయని, వాటిని ట్రాఫిక్ అధికారులు, రైతులు, వ్యాపారులు సమన్వయంతో పనిచేస్తేనే పరిష్కారం అవుతాయన్నారు. మార్కెట్‌లోకి ద్విచక్ర వాహనాలతో పాటు భారీ వాహనాలను తీసుకొని రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. దీపావళి పండుగ సమయంలో మూడు రోజుల పాటు ద్విచక్ర వాహనాలతో పాటు కార్లను మార్కెట్‌లోకి తీసుకురావద్దని వ్యాపారులకు సూచించారు. కేవలం రైతులు, కరీదుదారుల వాహనాలను మాత్రమే మార్కెట్‌లోకి అనుమతిస్తామన్నారు. మార్కెట్ బయట వాహనాలను పార్కింగ్ చేసి వస్తే మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తవన్నారు. పూలమార్కెట్ మొత్తంలో 200 వ్యాపాల సముదాయాలు, అందులో పనిచేసే వారితో కలిపితే మొత్తం 2వేలకు పైగా వాహనాలు అవుతున్నాయని వాటిని మార్కెట్

ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా సూత్రాలు పాటించాలి : ఎసిపి శంకర్ రాజ్

రోడ్డు భద్రతలపై ఆర్టీసి డ్రైవర్లకు వివరిస్తున్న ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజ్ తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 25 ప్రభాతవార్త: ప్రమాదాల నివారణకు రోడ్డుభద్రతా సూత్రాలను డ్రైవర్లు తప్పని సరిగా పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసిపి శంకర్ రాజ్ తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ జెబిఎస్ ఆర్టీసి రీజినల్ కార్యాలయంలో డ్రైవర్లకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. యూటర్న్ చేసే సమయంలో ఇతర వాహనాలను గమనిస్తూ టర్న్ చేసుకోవాలన్నారు. జన సంద్రాత ప్రదేశాలలో పాదచారులను, ఇతర వాహన చోదకులను గమనిస్తూ డ్రైవ్ చేయాలన్నారు. ప్రయాణికులు బస్ ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తగా గమనించి బస్‌ను డ్రైవ్ చేయాలన్నారు. అదే విధంగా సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవ్,మద్యం సేవించి చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్ఎం.బీమ్‌రెడ్డి, కంటోన్మెంట్ డిఎం సుధాకర్ రావ్, కుషాయిగూడ డిఎం మహేశ్ కుమార్‌లతో పాటు 35 మంది ఆర్టీసి డ్రైవర్లు పాల్గొన్నారు.

అమ్మవార్లకు శాఖ సమర్పించిన కొంతం దీపిక

కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ అమ్మ వారికి శాఖను సమర్పించిన కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 25 ప్రభాతవార్త: మోండా డివిజన్ కుమ్మరి గూడలోని ముత్యాలమ్మ అమ్మవారిని ధ్వంశం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, అతి త్వరలో అమ్మవారికి పున ప్రతిష్ఠ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. శుక్రవారం డివిజన్‌లోని దొక్కలమ్మ,గండి మైసమ్మ, నల్లపోచమ్మ, గాలి పోచమ్మ, మహంకాలి అమ్మవార్లకు దేవదాయ శాఖ సహకారంతో అమ్మవార్ల అక్కా చెల్లెళ్లను శాంతి పర్చేందుకు శాఖ పెట్టినట్లు ఆమె తెలిపారు. శక్తివంతమైన ముత్యాలమ్మకు శాంతి వాతావరణం తెచ్చేందుకు పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మోండా డివిజన్ నుంచి బిజెపి ధర్నాకు తరలివెళ్లిన కార్యకర్తలు

కంటోన్మెంట్,అక్టోబర్ 25 ప్రభాతవార్త: పేదల ఇండ్ల కూల్చివేతలను నిరసిస్తూ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన మహా ధర్నాకు మోండా డివిజన్ కార్పోరేటర్ ఆధ్వర్యంలో వందలాది మంది బిజెపి కార్యకర్తలు, నాయకులు తరలివెళ్ళారు.

అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

వివేకానందనగర్ కాలనీలో దాదాపు కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న రోడ్డు డివైడర్ నిర్మాణ పనులను శుక్రవారం కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వివేకానందనగర్ కాలనీలో సెంటర్ డివైడర్ ఏర్పాటు చేయకపోవడంతో కాలనీ వాసులతో పాటు పాదాచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనికి తోడు తరచు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ట్రాఫిక్ సమస్య ఉండేదన్నారు. సెంటర్ డివైడర్ నిర్మాన పనులు పూర్తయితే పాదాచారులకు రోడ్డు క్రాస్ చేసేందుకు సులువుగా ఉంటుందని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సంబంధింత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, జిహెచ్ఎంసి ఏఈ శ్రావణి, వివేకానందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, రామ కృష్ణ స్ట్రీట్ అధ్యక్షులు పురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

మంత్రిని సన్మానించిన శ్రీశైలంగౌడ్, కోలన్ గోపాల్‌రెడ్డి

నిజాంపేట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్‌బాబును శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పైల్‌నేం:అబిడ్స్,అక్టోబర్ 25జనరల్

చెత్త సేకరణ వాహనం ప్రారంభం

చెత్త వాహనాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్

బేగంబజార్,అక్టోబర్ 25ప్రభాతవార్త:

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పరిశుభ్రత హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా వ్యర్థాలను తొలగింపు కార్యక్రమానికి బేగంబజార్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్ వాహనాన్ని ప్రారంభించి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంబజార్ డివిజన్‌లో 21 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో గోషామహల్ సర్కిల్ 14 అసిస్టెంట్ మెడికల్ అధికారి డాక్టర్ వెంకటనారాయణ,జిహెచ్ఎంసి వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కెపిహెచ్‌బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశం శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజలకు అందుబాటులో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కెసిఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్‌లు హైదరాబాద్ మహానగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలు మర్చిపోలేని విధంగా నగరాన్ని ప్రపంచ స్థాయి నగరాలలో ఒకటిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. గడిచిన 10 నెలలు గా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అభివృద్ధి పనుల కోసం నియోజకవర్గంలో ఒక్కరూపాయి కూడా వెచ్చించలేని స్థితిలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ విభాగాలు వచ్చాయంటే ప్రభుత్వ పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకువెళ్తూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు రావాలన్నారు. రానున్న ఏ ఎన్నికల్లోనైనా తిరిగి బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. అమలుకు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, రాజేష్, సాయిబాబు, మహిళల నాయకురాళ్లు పాల్గొన్నారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

చాక్నవాడిలో కుప్పకూలిన పురాతన నాలా

గోషామహల్,అక్టోబర్ 25ప్రభాతవార్త: గోషామహల్ డివిజన్ పరిధిలోని చాక్నవాడిలో పురాతన పైకప్పు నాళా కుప్పకూలడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.నాళా పొడువునా ఏసమయంలో ఎక్కడకూలుతుంతో అర్థం కాని పరిస్థితి నెలకొంది.రెండు సంవత్సరాల క్రితం ప్రస్తుతం కూలిన సమీపంలోని కేవలం200వందల అడుగుల ముందు కూలిపోయింది.ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడే మాత్రమే ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు, ఇంజనీర్లు హడావుడి తప్ప చేసే ఏమి లేదు.రెండు సంవత్సరాల క్రితం కూలిన నాళాపటిష్టతంగా ఉందా లేదా అన్ని జిహెచ్ఎంసి అధికారులు నిర్ధారించలేక పోయారు.అప్పట్లో కూలిన నాళా వరకుమాత్రం పైకప్పు వేశారు.తరువాత ఏమాత్రం పట్టించుకోలేదు.ఈ ప్రాంతంలో ట్రాన్స్‌పోర్టులు అధికంగా ఉండటంమూలంగా తరుచు భారీ వాహనాలతోపాటు కటెనర్లు వస్తువులను దిగుమతి చేస్తుంటాయి.నిజాం కాలంలో వేసినపైకప్పులు నాణ్యత కూడా క్షీచించి పోతుంది.కూలినప్పుడు చూద్దాంలే అని వదిలి వేస్తున్నారు.దీనికి తోడు ఈనాళాగుండా అప్జల్‌సాగర్ నుండి వచ్చే నాలా దారుసలాం ,గోషామహల్,చాక్నవాడి,బేగంబజార్,గౌలిగూడ మీదుగా మూసినదిలో వర్షం నీటితోపాటు వ్యవర్థపదార్థాలు నాలా ద్వారా వస్తుంది.బుధవారం తెల్లవారు జామున పైకప్పుకూలడం మూలంగా ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు.కాని అక్కడికి స్థానిక శాసనసభ్యులు టి.రాజాసింగ్‌తోపాటు ఇంజనీరింగ్ అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇప్పటికైనా ఆ ప్రాంతంలో ఉన్న ట్రాన్స్‌పోర్టులను ఎత్తివేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు.ప్రస్తుతం కూలిననాలాపై కప్పుతో మరమ్మత్తులు చేయకుండా ఎంతవరకు పైకప్పును కూల్చి వేసి కొత్తపై కప్పును వేయాలని స్థానికప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

జిల్లా బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతగా క్రాంతి కుమార్

క్రాంతి కుమార్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద శుక్రవారం రంగారెడ్డి జిల్లా బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన కుత్బుల్లాపూర్ గ్రామ నివాసి క్రాంతి కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ క్రీడ శారీరక ధారుడ్యానికే కాకుండా మానసిక పట్టుదలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. మనలో ఆత్మ విశ్వాసాన్ని పెంచి, స్వీయ శక్తిని మెరుగుపుస్తుందన్నారు. క్రమం తప్పకుండా వ్యాయమం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడంతో పాటు మనస్సు ప్రశాంతంగా ఉండేలా చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో క్రాంతి కుమార్ రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో మరిన్ని విజయాలు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుటిన్నన ఊరు కుత్బుల్లాపూర్ గ్రామానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బలరాం, తోడి క్రీడాకారులు ఈడుగుల ఈశ్వర్, సంపత్, నరేందర్, బంతి, సాయికిరణ్, వెంకులు, శివ, సాగర్, చందు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేకానందను కలిసిన సంక్షేమ సంఘాల నాయకులు

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న నాయకులు

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించారు. అలాగే సంక్షేమ సంఘాల నాయకులు తమ కాలనీలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, మిగిలిఉన్న పెండింగ్ పనులు, నూతనంగా చేపట్టవలసిన పనులపై వ్యయ ప్రణాళికలను రూపొందించాలని అధికారులకు ఆదేశించారు.

ఆంధ్రనాట్య ప్రోత్సాహానికి ఉచిత నృత్యపోటీలు

నాంపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త : విశ్వవిఖ్యాత భారత కళాప్రపూర్ణ పద్మశ్రీ డా. నటరాజ రామకృష్ణ పునరుద్ధరణ చేసిన ఆంధ్రనాట్యం అభివృద్ధి ప్రోత్సహంలో భాగంగా ప్రముఖ సాంస్కృతిక సంస్థ సర్వనర్తన అకాడమీ, హైదరాబాద్ వ్యవస్థాపకురాలు దెందులూరి పద్మామోహన్ ప్రముఖ నాట్యాచార్యులు గురు కళాకృష్ణ పర్యవేక్షణలో ఉచిత నృత్యపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర నాట్య సంప్రదాయంలో సుమారు 70 మంది ఔత్సాహిక విద్యార్థులకు 26 శనివారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆంధ్రనాట్య సంగమం పేరుతో వరుసగా రెండవ సంవత్సరం నృత్యపోటీలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు నవత, సునీల, స్రవంతి, సంధ్యాపవన్‌కుమార్, సాయినాథ్ తదితరులు పాల్గొంటారని, అధిక సంఖ్యలో కళాప్రియులు విచ్చేసి కళాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కోలన్ హన్మంత్‌రెడ్డి

సభ్యులను సన్మానిస్తున్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ రంగారెడ్డి నగర్ పరిధిలోని గుబురుగుట్ట సంజయ్ గాంధీ నగర్ పూతన కమిటీ అధ్యక్షులుగా బండారు నారాయణ, జనరల్ సెక్రటరీగా వెంకటేశ్ ముదిరాజ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, తమ కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం హన్మంత్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికై తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాపా సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కమిటీ సభ్యులు మల్లయ్య, మల్లేష్‌యాదవ్, సుధీర్‌కుమార్, చిన్న, రాజేస్, కిరణ్, సంగారెడ్డి, సుమన్, టింకు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నెం: 19/GHMC/MPT/EE/2024-25
పని పేరు : SW డ్రైన్. అంచనా మొత్తం/ECV : రూ.29.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ/వివరి తేది మరియు సమయం : 26.10.2024 ఉ.10.30గం., 02.11.2024 ఉ.10.40గం. అధికారి పేరు చిరునామా : శ్రీ వి. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ సర్కిల్-23. సెల్ నెం. 9849906745. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ డివిజన్-23.
DIPR.NO. 5847-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 25.10.2024

28న 'జనగణనలో బిసి కులగణన'పై రాష్ట్ర స్థాయి సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్.బాలమల్లేష్

సైఫాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త: బిసిల జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాలలోనే కాకుండా చట్ట సభలలో రిజర్వేషన్‌లు కల్పించడం ద్వారానే కొంత మేరకు సామాజిక న్యాయం లభిస్తుందని తెలంగాణ బిసి హక్కుల సాధన నాయకుడు ఎన్.బాలమల్లేష్ చెప్పారు. వీటిని సాధించుకోవడమే లక్ష్యంగా బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 28న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'జనగణనలో బిసి కుల గణన' అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కమిటీ డ్చేల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.దశరథ అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్.బాలమల్లేష్ మాట్లాడుతూ గత 77 సంవత్సరాల స్వాతంత్ర్య పాలనలో బిసిలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, రాజ్యాంగంలో బిసిలను వెనుకబడిన కులాలుగా కాకుండా, వెనుకబడి తరగతులుగా గుర్తించి సామాజిక న్యాయం అందించడంలో సంకిష్ట పరిస్థితులను సృష్టించిందన్నారు. దీంతో బిసిలు విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరంగా తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 28న జరిగే సదస్సులో అనేక అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్‌రావు, ఆర్.కృష్ణమూర్తి, కె.ప్రమీల, మహాలక్ష్మి, బోడ్డుపల్లి కీషన్ పాల్గొన్నారు.

మజీకొండ మున్సిపాలిటీ పరిధిలోని పట్టినాగులపల్లిలో ఉన్న డంపింగ్ యార్డును, అక్కడున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లను,వాటి పనితీరును సిడిఎంఏ అడేశాల మేరకు షాద్‌నగర్, శంకర్‌పల్లి, తుక్కుగూడ, అమీన్‌పూర్, ఆందోళ్, జోగిపేట్, పీర్జాదిగూడ, నిజాంపేట, తూంకుంట, తూప్రాన్ మున్సిపాలిటీలకు చెందిన కమీషనర్లకు వివరిస్తున్న మజీకొండ మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్ దృశ్యం

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT. DISPUTE NO.408 OF 2023.

Between:-
M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.
And
Smt. Shaik Sajida Begum&Others ...Opponents

1. Smt. Shaik Sajida Begum, W/o. Ayyaz Ahmed, Aged about Major, Occ: School Asst. (Bio-Science), O/o. Joseph Weber High School for Girls, Dandu Malkapur(V), Choutuppal(M), Yadadri-Bhoingiri District. R/o. Plot.No.53N, W/P Sri Balaji Nagar Colony, Road No.4, Manganoor(V), Thorrur Road, Hiyathnagar Mandal, R.R.District.
2. Sri. Mohd. Ayaz Ahmed, S/o. Shaik Ahmed, Aged about Major, Occ: Govt. Employee as SGT, O/o. MPPS, Gokavaram (V), Jalukaluva, Valigonda (M), Yadadribhoingiri District. R/o. Plot No. 53N, W/P Sri Balaji Nagar Colony, Road No.4, Manganoor(V), Thorrur Road, Hiyathnagar Mandal, R.R.District.
3. Sri. Mohd. Haneef Ahmed, S/o. Rahamath Ali, Aged about Major, Occ: Govt. Employee as SGT, O/o. UPS, Varkatpally (V), Valikonda(M), Choutuppal, Yadadri District, TS. R/o. Plot No.234, Road No.7, RTC Colony, Chintalkunta, L.B.Nagar, Hyderabad.
4. Sri. Shareef Ahmed, S/o. Shaik Almed, Aged about major, Occ: Govt. Employee as Supervisor, O/o. Govt. Observation Homes for Boys, Near New Police Station, Saidabad, Hyderabad. R/o. H.No.17-1-181/19/154, Madanna pet, Saidabad, Hyderabad.
5. Sri. Ch. Upender, S/o. Ch. Papaiah, Aged about Major, Occ: Pvt. Employee as Regional Business Manager, O/o. SOL DERMA Pharmaceuticals Pvt.Ltd., Block No.37, 1st Floor, Auto Nagar, Bagh Hayathnagar, Vanastalipuram Traffic Police Station Road, Opp: Ganesh Works, Hyderabad. ....OPPONENTS

Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of **Rs.2,69,525/-.** The above claim petition is posted to dated **19-11-2024** for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 11.00 A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.

"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
A. LAVAN KUMAR, Advocate, #409, Swapnalok Complex, S.D.Road, Secunderabad.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT. DISPUTE NO.391 OF 2023.

Between:-
M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.
And
Sri. P. Krishna Reddy & Others ...Opponents

1. Sri. P. Krishna Reddy, S/o. P. Anjireddy, Aged about 44 Yrs., Occ: Head Constable, O/o. Addl. Dy. Commissioner of Police, Traffic Police Station, L.B.Nagar (Traffic) Hyderabad-74, R/o. H.No.4-8-49, Plot.No.10, Veerabadranagar, Hayatnagar, Ranga Reddy-501505.
2. Sri. P. Srisailam, S/o. P. Galaiah, Aged about 39 Yrs., Occ: Police Constable, O/o. Cyber City (Traffic), Traffic Police Station, L.B.Nagar (Traffic) Hyderabad-74, R/o. H.No.1-58, Asmathpur, Manchal Mandal, Hyderabad-501508.
3. Sri. K. Srikanth, S/o. Chiranjeevi, Aged about 28 Yrs., Occ: Police Constable, O/o. Rachakonda Cyber City (Traffic), Traffic Police Station, L.B.Nagar (Traffic) Hyderabad-74, R/o. H.No.8-97-37/25, SCB Colony, Lonin Nagar, Dhatunagar, Bandlaguda, Balapur, Hyderabad-500005.
4. Sri. K. Vijai Kumar, S/o. K. Mallaiah, Aged about 47 Yrs., Occ: Business, O/o. Shivam Enterprises, O/o. H.No. 4-9-104/4, 1st Floor, Vijayanagar Colony, Hayatnagar, Hyderabad-500070. R/o. Plot No.109/A, Information Colony, Hayathnagar, Chruvu Back Side, Hyderabad-500070.
5. Sri. A. Anil Kumar, S/o. A. Ramulu, Aged about 42 Yrs., Occ: Head Conistable, Rachankonda Plice Station, Kandukuru, Hyderabad-501359. R/o. H.No.1-34-1, Near Kaman, Phahadi Shareef, Hyderabad-500006. ....OPPONENTS

Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of **Rs.2,40,562/-.** The above claim petition is posted to dated **19-11-2024** for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 11.00 A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.

"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
A. LAVAN KUMAR, Advocate, #409, Swapnalok Complex, S.D.Road, Secunderabad.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR NEAR NEILOFER HOSPITAL, RED HILLS, HYDERABAD. DISPUTE NO. 221 OF 2024

Between:
M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.
And
Sri. N. Chandu& Others ...Opponents

1. Sri. N. Chandu, S/o. N. Sakru, Aged about 37 Yrs., Occ: Junior Assistant, O/o. City Civil Court, Secunderabad, Near GHMC Building, Secunderabad-500003. R/o. H.No.4-26/6/H/29, Plot.No.4, Srinivasapuram Colony, Road.No.5, Gaddams Enclave, Balapur, Hyderabad-500005.
2. Sri. N. Sharada, W/o. N.Chandu, Aged about 34 Yrs., Occ: Business, as Propritrix, Harika Beauty Parlor, R/o. H.No. 4-26/6/H/29, Plot.No.4, Srinivasapuram Colony, Road.No.5, Gaddams Enclave, Balapur, Hyderabad-500005.
3. Sri. Soma Vadthya, S/o. Vadthya Lal Singh, Aged about 37 Yrs., Occ: Police Constable(Trainer), O/o. Head Quarters, Police Department, Nagarkurnool, Nagarkurnool District-509209, TS., R/o. Plot No.3, Road.No.3, Srinivasapuram Colony, Gurranguda, Balapur, Hyderabad-500005.
4. Sri. Rathlavath Shiva, S/o. Satya Naik, Aged about 39 Yrs., Occ: Police Constable, O/o. Police Station, Abids, Abids Road, Hyderabad-500001. R/o. H.No. Plot.No.1, Road.No.2, New Srinivasapuram Colony, Gurramguda, Balapur, Hyderabad-500005.
5. Sri. Ramavath Ravi, S/o. R. Panthu, Aged about 40 yrs., Occ: Police Constable, O/o. Traffic police Station, Vanastalipuram, Auto Nagar, Hyderabad-500070. R/o. Plot No.6, Road.No.3, New Srinivasapuram Colony, Gurramguda, Balapur, Hyderabad-500005.TS. ....Opponents

Whereas the above named Disputant the above claim petition filed against you, for recovery of **Rs.1,82,438/-.** The above claim petition is posted to dated **23-11-2024** for your appearance. You are hereby Notice to appear either in person or through pleader with your defence if any at 11.00 A.M. On the above said date before the Hon'ble Deputy Registrar of Chits, failing which the above said claim petition will be heard and determined exparte.

"BY ORDER"
(ARBITRATOR AND DISTRICT/ DEPUTY REGISTRAR OF CHITS)
A. LAVAN KUMAR, Advocate, #409, Swapnalok Complex, S.D.Road, Secunderabad.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR NEAR NEILOFER HOSPITAL, RED HILLS, HYDERABAD. DISPUTE NO. 436 OF 2024

Between:
M/s. Saptavandana Chits & Finances Pvt. Ltd., ...Disputant.
And
Smt. G. Swetha & Others ...Opponents

1. Smt. G. Swetha, W/o. R. Madhu sudhana Chary, Aged about 42 Yrs., Occ: School Assistant, O/o. ZPHS (Girls) Amangal, Srisailam Road, Nagar Karnool District. R/o. H.No.9-10-3/55, Vijayadurga Colony, Balapur, Hyderabad-500005.
2. Sri. Y. Kiran Kumar, S/o. Y. Srihari, Aged about 33 Yrs., Occ: Excise Constable, O/o. Prohibition & Excise, Superintendent Office, Distillery Office, M.K. Bagga Distilleries Hyderabad Pvt. Ltd., #34, Satamra Village, Gagan Pahad Mandal, Shamshabad. Ranga Reddy District. R/o. H.No.8-4-39, Pavanpuri Colony, Road No.3, Karmanghat, Hyderabad-500079.
**3. Sm

జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా సురేష్ గుప్తా

నియామక పత్రాన్ని అందుకుంటున్న సురేష్ గుప్త

వనస్థలిపురం అక్టోబరు25,ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా గందే సురేష్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.వనస్థలిపురం సచివాలయ నగర్‌లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మి నారాయణ చేతుల మీదుగా సురేష్ గుపానత నియామక పత్రాన్ని అందుకు న్నారు.ఈ సందర్భంగా అమరవాది లక్ష్మి నారాయణ మాట్లాడు తూ...ఆర్యవైశ్య మహాసభ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం,రాష్ట్ర ఆర్గనై జింగ్ సెక్రెటరీ గణేష్ గుప్తా,ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ చింతల రవి కుమార్ గుప్తా,రాష్ట్ర కార్యదర్శి అర్థం లక్ష్మయ్య గుప్తా, బిళ్లకంటి కిరణ్ ,మలిపేది శంకర్,బిళ్లకంటి రంగయ్య,ఆలయ కమిటీ చైర్మన్ వేముల జయరాములు,వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తడకమల్ల విజయ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

-ఆదిభట్ల కొంగర కలాన్‌లో పలు సంస్థలు

తుర్కయంజాల్ అక్టోబరు25,ప్రభాతవార్త : తుర్కయంజాల్ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తుర్క యంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ వేముల స్వామి అమరేందర్ రెడ్డి అన్నారు.తుర్కయంజాల్ మున్సిపల్ పరిధి మునగనూర్ వార్డు కార్యాలయంలో వేముల స్వాతి అమరేందర్ రెడ్డి పర్యవేక్షణలో క్యూస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళ నిర్వహించా రు.ఈ సందర్భంగా స్వాతి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ...జాబ్ మేళకు యువతులు అధిక సంఖ్యలో తరలిరావడం శుభ పరిణామ మన్నారు.ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో అనేక కంపెనీలు ఏర్పాటు అవుతున్నాయని కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపా రు.స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు తమవంతు కృషి చేస్తా మని అన్నారు.అందుకు అనుగుణంగా రాబోయే రోజుల్లో ఇలాంటి జాబ్ మేళలు మరిన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ నక్క సువర్ణ రాజు గౌడ్, అంజయ్య ,పాండురంగ,తదితరులు పాల్గొన్నారు.

ఎంబిఎ,ఎంసిఎ జాయినింగ్ రిపోర్ట్ తేదిని పొడిగించాలి

-కూరెళ్ల మహేష్ కుమార్

తెలంగాణ ఉన్నత విద్యా మండల్ చైర్మన్ బాల కిష్టారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కూరెళ్ల మహేష్ కుమార్,తదితరులు

మలక్‌పేట అక్టోబరు25,ప్రభాతవార్త : ఐసెట్ కౌన్సిలింగ్ ద్వారా ఎంబిఎ,ఎంసిఎ కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులకు జాయినింగ్ రిపోర్ట్ తేదిని మరో 15య రోజులు పొడిగించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షు డు కూరెళ్ల మహేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ మేరకు తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంబిఎ, ఎంసిఎ కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులకు జాయినింగ్ రిపోర్ట్ తేది ఈనెల 25 తేదిగా ప్రకటించడం జరిగిందని,విద్యార్థులకు రావా ల్సిన ఫీజు బకాయిలు కళాశాల వారికి రాకపోవడంతో చాలా కళాశా ల యాజమాన్యాలు విద్యార్థులకు డిగ్రీపాస్ సర్టిఫికెట్లను ఇవ్వలేదని వివరించారు.దీంతో విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకో లేదని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్టీ,ఎస్టీ విద్యార్థులకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఎంబిఎ,ఎంసిఎ కోర్సులు ఉద్యోగ భృతి కల్పించే కోర్సులు అయినందున విద్యార్థుల భవిష్యత్తు కొంటుపడే ప్రమాదం ఉందని జాయినింగ్ రిపోర్ట్ తేదిని మరో 15 రోజులు పెంచాలని కోరారు.

ప్రజలకు మెరుగైన సేవలు

-ఆర్టిసి డిపో మేనేజర్ సమత



ఉద్యోగులకు అవార్డులు అందజేస్తున్న డిపో మేనేజర్ సమత

మలక్‌పేట్ అక్టోబరు25,ప్రభాతవార్త : ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని దిల్‌షుక్ నగర్ ఆర్టిసి డిపో మేనేజర్ సమత పేర్కొ న్నారు.దిల్‌షుక్ నగర్ డిపోలో జరిగిన కార్యక్రమంలో ఆగస్టు, సెప్టెంబర్ నెలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు డిపో మేనేజర్ సమత ప్రగతి చక్ర పురస్కా రాలు,నగదు అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ...ఆగస్టు ,సెప్టెంబర్ నెలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 7 గురు కండక్టర్లకు ,27 మంది ఉత్తమ డ్రైవర్లకు ముగ్గురు మెకానిక్‌లకు అవార్డులను అందజేయడం జరిగిం దని తెలిపారు. అంకిత భావంతో ఉద్యోగులు,సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.అవార్డు గ్రహితలకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజయ్ వెంకన్న, ఎంఎఫ్ వెంకటేష్, సూపర్‌వైజర్లు సోలిపురం బుచ్చిరెడినడ,ఎం.వి. ఎన్ రావు,ఎఎస్ రెడ్డి,డిపో సిబ్బంది,గ్యారేజ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలల సత్తా చాటుతాం : మాల నాయకులు

సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో మాలల శక్తిని చాటడానికి త్వరలో మాలల ఆత్మగౌరవ సభను ఏర్పాటు చేస్తున్నట్లు మాల నాయకులు స్పష్టం చేశారు. మండలంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనున్న జిల్లెలగూడ గాయత్రీనగర్ సమతా సెంటర్‌లో శుక్రవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మాల ప్రజాప్రతినిధులు, నాయకులు, విశ్రాంత అధికారులు తదితరులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి చెప్పినట్లుగానే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పునిచ్చిందని వారు ధ్వజమెత్తా రు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల పట్ల వారు నిరసన వ్యక్తం చేశారు. మాలల జనాభా నిష్పత్తిని తేల్చిన తర్వాతే వర్గీకరణ చేయాలని వారు డిమాండ్ చేశారు. మాలల జనాభాను తక్కువ చేసి లెక్కల్లో తప్పుగా చూయిస్తున్నారని వారు

సమతా సెంటర్‌లో సమావేశమైన మాల నాయకులు, విశ్రాంత అధికారులు

ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలాపూర్ మండలంలో నివసిస్తున్న మాల కుటుంబాలను ఏకం చేసి త్వరలో మీర్‌పేట్‌లో మాలల ఆత్మగౌరవ సభను ఏర్పాటు చేసి సత్తా చాటుతామని వారు వెల్లడిం చారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేయడానికి నిర్మాణాత్మకంగా వ్య వహరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ పరిశోధన సంస్థ రిటైర్డ్ శాస్త్రవేత్త రాజేశ్వరరావు, మీర్‌పేట్ కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, యువ నాయకుడు చెవ్వ శ్రవణ్‌కుమా ర్, మాల సంఘం నాయకులు ఎంగల యాదగిరి, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, కోటే శ్వరరావు, శ్రీనివాస్, మేకల పాండు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాత భవనంపై మరో రెండు అంతస్తుల నిర్మాణం

-ఉపకమిషనర్‌కు కాలనీవాసుల ఫిర్యాదు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: అక్రమ భవన నిర్మాణాలు యదేయిచ్ఛగా కొనసాగుతున్న చేతివాటానికి అలవాటు పడ్డ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన టౌన్‌ప్లానింగ్ అధికారులు చేతివాటానికి అలవాటుపడి పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని రోడ్‌నెంబర్ 3లో పాత భవనంపై ఎటువంటి అనుమతులు లేకుండా మరో రెండు అంతస్తులను నిర్మిస్తున్నారు. కేవలం 140 గజాల స్థలంలో ఉన్న పాత భవనంపై అదనంగా ఎటువంటి అనుమతులు లేకుండా రెండు అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానిక కాలనీవాసు లు శ్రీనివాస్, శ్రవణ్ తదితరులు శుక్రవారం సరూర్‌నగర్ ఉపకమిషనర్ సుజాతకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఎటువంటి సెట్‌బ్యాక్‌లు లేవని, పార్కింగ్ సౌకర్యం అసలే లేదని దీంతో కాలనీలో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు

పాత భవనంపై నిర్మాణం జరుగుతున్న దృశ్యం

సిబ్బంది చొరవతోనే నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని వారు ఆరోపిం చారు. అక్రమ భవన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఉప్పల్ ఎన్‌జిఆర్ఐలో పిట్ ఇండియా రన్

ఉప్పల్, అక్టోబరు 25 ప్రభాతవార్త : ఉప్పల్ ఎన్‌జిఆర్ఐలో శుక్రవారం ఉద్యోగుల ఆరోగ్యం, పిట్‌నెస్‌ను ప్రోత్సహిస్తూ పిట్ ఇండి యా రన్ నిర్వహించారు. కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ నేషనల్ జియోఫిజికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో పిట్ ఇండియా ఉద్యమంలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్‌జిఆర్ఐ డైరెక్టర్ డా.ప్రకాష్‌కుమార్ మాట్లాడుతూ పౌరుల ఆరోగ్యం, పిట్‌నెస్ ప్రోత్సహించేందుకు దేశవ్యా ప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. శాస్త్రీయ లక్ష్యాలను సాధించేందుకు ఆరోగ్యకరమైన మరియు పిట్ వర్క్ ఫోర్స్ చాల కీలకంగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. పిట్ ఇండియా ఉద్యమంలో చేరడం ద్వారా ఎన్‌జిఆర్ఐ ఉద్యోగులలో ఆరోగ్యం, శ్రేయస్సు, సంస్కృతిని ప్రోత్సహించేందుకు నిబద్ధతను చాటుతుందన్నా రు. ఎన్‌జిఆర్ఐ సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం, పిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

ఉప్పల్ ఎన్‌జిఆర్ఐలో జరిగిన పిట్ ఇండియా రన్‌లో పాల్గొన్న ఎన్‌జిఆర్ఐ డైరెక్టర్ డా.ప్రకాష్‌కుమార్ తదితరులు

సంస్థలో వాలీబాల్, షటిల్ కోర్టు, టేబుల్ టెన్నిస్, చెస్ బోర్డుల వంటి క్రీడా సౌకర్యాలు ఉన్నాయని, ఆరోగ్యకరమైన జీవన శైలి కలిగి ఉండాలని ఆయ న సూచించారు. అనంతరం తమ సిబ్బందితో పిట్ ఇండియా ప్రతిజ్ఞ చేయించారు. ఇన్‌స్టిట్యూట్ స్టాప్ క్లబ్ ఆధ్వర్యంలో పిట్‌నెస్ రన్ నిర్వహిం చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ఐకి చెందిన సుమారు 150 మంది సీనియర్ శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక నిధులు తెప్పించిన ఘనత పరమేశ్వర్ రెడ్డికి దక్కుతుంది

-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్..

కుషాయిగూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త... ఉప్పల్ నియోజకవర్గానికి అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులు తెప్పించిన ఘనత నియోజకవర్గం మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ కాప్రా సర్కిల్‌కు చెందిన కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ శివమణి, డివిజన్ అధ్యక్షులు కొబ్బరి నాగ శేషు తో కలిసి విఠల్ నాయక్ ఆయనకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే స్థానిక ఎమ్మెల్యేలు అనే ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు సాధించడంలో ఆయన సఫలీకృతులయ్యానన్నారు. అదే కాకుండా అనేకమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు , మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , డైరెక్టర్ పూర్ణ యాదవ్ , కాప్రా డివిజన్ నాయకులు పవన్ కుమార్ , నాగరాజు , శ్రీకాంత్ గౌడ్ , మల్లారెడ్డి , జి సత్యనారాయణ , టి శ్రీహరి , జి హరి , రాకేష్ యాదవ్, బాబూరావ్ , సంతోష్ , సతీష్ యాదవ్ , సంతోష్ చారి , సోమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు మేయర్ పారిజాత శ్రీకారం

రోడ్డు పనులు ప్రారంభించిన పారిజాత: చిత్రంలో డిఇఇ జ్యోతిరెడ్డి, కార్పొరేటర్లు పవన్ యాదవ్, శివకుమార్ తదితరులు

సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ మామిడిపల్లి మహమ్మదీయ మజీదు సమీపంలో ఏర్పాటు చేస్తున్న సిసి రహదారి నిర్మాణపు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ యాతం పవన్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానికులతో కలిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిఇఇ జ్యోతిరెడ్డి, 11వ డివిజన్ కార్పొరే టర్ సుక్క శివకుమార్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు పుష్పగిరి పీఠాధిపతులు వేదాశీర్వచనమ్

నాంపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త : సత్కళాభారతి 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు 26 శనివారం రాత్రి 6గంటల నుండి రవీంద్ర భారతి ప్రధాన మందిరంలలో పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీస్వామి వేదాశీర్వచనమ్ కావించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి చెప్పారు. భారతీయ సంస్కృతిలో వేదపండితులను సత్కరించుకోవడం గొప్ప సంప్రదా యమని తెలియజేస్తూ శ్రీ అభినవోద్ధండ విద్యాశంకర భారతీస్వామివారి దివ్య ఆశీస్సులతో ముఖ్యఅతిథి విచ్చేయనున్న ఐఎఎస్ విశ్రాంత అధికారి డా. కె.వి.రమ ణాచారి విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసిం గ్ కార్పొరేషన్ పూర్వాధ్యక్షుడు కోలేటి దామోదర్‌గుప్తా, ఆర్ఎస్ బ్రదర్స్ ఎస్.రాజమౌళి, పి.వెంకటేశ్వర్లు, సత్కళా భారతి సత్యనారాయణ తదితరులతో కలిసి వందమంది వేదపండితులకు ఘనసత్కారం చేయనున్నట్లు, అధిక సంఖ్యలో ఔత్సాహిక ప్రేక్షకులు, ఆధ్యాత్మికవేత్తలు విచ్చేసి కార్యక్రమాన్ని ఆస్వాదించి విజయవంతం చేయాలని నిర్వాహకుడు సత్కళాభారతి సత్యనారాయణ కోరారు.

బాధితులకు బిజెపి అండగా నిలుస్తుంది:పవన్

మహాధర్నాలో కేంద్ర మంత్రులతో కలిసి పాల్గొన్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: మూసి బాధితులకు న్యాయం కోసం భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద శుక్రవారం నిర్వహించిన ధర్నా కార్యక్ర మానికి కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో మూసి పరివాహక ప్రాంత బాధితులు పెద్దఎత్తున తరలివెళ్లారు. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహా యమంత్రి బండి సంజయ్ మూసి బాధితులకు మద్దతుగా మహా ధర్నా ఏర్పాటుచేసి బాధితులకు భరోసా కల్పించారని కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ తెలిపారు. బాధితులకు బిజెపి అండగా నిలుస్తుంది అన్నారు.

డిగ్రీ కళాశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరంలో ప్రిన్సిపల్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

హయత్‌నగర్, అక్టోబరు 25 ప్రభాతవార్త: హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్ 1, 2, లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 320 సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం, వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్ డా.జోత్స్నప్రభ మాట్లాడుతూ... రక్తదానం చేయడం ద్వారా ఎంతోమందికి ప్రాణదానం చేయవచ్చ న్నారు. ఆరోగ్యమైన యువతీ యువకులు మూడునెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని లయన్స్‌క్లబ్ వి.డి.జి.1 గవర్నర్ డా. మహేందర్‌రెడ్డి అన్నారు. శిబిరంలో 40 మంది విద్యార్థులు రక్తదా నం చేశారు. కార్యక్రమంలో కళాశాలవైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు డా.నరసింహ, మదుధర్మపురి,ఇందిరా, శ్రీపతినాయు డు, లయన్స్‌క్లబ్ సభ్యులు సారంగపాణి,రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఓయు విసి కుమార్‌ను సత్కరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఓయు విసిగా బాధ్యతలు చేపట్టిన ప్రొ.ఎం.కుమార్‌ను కలిసి సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 25 ప్రభాతవార్త : ఓయు విసిగా బాధ్యతలు చేపట్టిన ప్రొ.ఎం. కుమార్‌ను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పలువురు పార్టీ నేతలతో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒయు విసిగా బాధ్యతలు చేపట్టిన విసి కుమార్‌తో తనకు ఎంతో పరిచయం ఉందని, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో తమ ప్రాంతానికి చెందిన ప్రజలు నివసిస్తు న్నారని, వారికి తగు సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్కా జిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు, సాయిజెన్ శేఖర్, సోమిరెడ్డి, బి.కైలాసపతిగౌడ్, కాలేరు జైన వీన్, వీరేందర్, కంచి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే వారికి గుర్తింపు : బన్నాల గీత

కొత్తగా ఎన్నికైన కాలనీ సంఘాల నేతలను సత్కరిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, అక్టోబరు 25 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వారికి తగు గుర్తింపు ఉంటుందని చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చిలుకానగర్ మల్లికార్జుననగర్, బీరప్పగడ్డ కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన అశోక్‌చారి, కొక్కొండ జగన్‌ను వార్డు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మల్లికార్జునగర్ కాలనీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. బీరప్పగడ్డ కాలనీ అధ్యక్షునిగా కొక్కండ జగన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండలరెడ్డి, మల్లికార్జునగర్ కాలనీ నేతలు అశోక్‌చారి, పెంటయ్య, సంతోష్‌రెడ్డి, సుందర్, ఉపేందర్, పాండు, ప్రసాద్‌చారి, బీరప్పగడ్డ కాలనీ నేతలు కొక్కొండ జగన్,పిట్టల రాంచందర్, నర్సింగ్,గణేష్, మర్క శ్రీను, జహంగీర్, జగన్,సాల్మన్,సత్యనారాయణ, యాదయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

రఘునందనాచారికి సబితా ఇంద్రారెడ్డి పరామర్శ

రాఘవాచారికి నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: పితృ వియోగం కలిగిన బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు, సీనియర్ మాజీ సర్పంచ్ (బాలాపూర్) గుండోజు రఘునందనాచారిని మహేశ్వరం ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. రఘునందనాచారి తండ్రి గుండోజు రాఘవాచారి దశదిన కర్మ సందర్భంగా బాలాపూర్‌లోని యాలాల బాల్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగి న కార్యక్రమానికి హాజరైన ఆమె రాఘవచారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనం తరం రఘునందనాచారిని ఆయన సోదరులు వెంకటాచారి, ఆంజనేయచారి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, చిగిరింత శ్రీరాంరెడ్డి నర్సింహారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, తిమ్మని గిరీష్, అరవింద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సీనియర్ నేతకు గవర్నర్ ఇంద్రసేనారెడ్డి పరామర్శ

భాస్కర్ నివాసానికి వచ్చి త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

సరూర్‌నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: మాతృ వియోగం కలిగిన బిజెపి సీనియర్ నాయకుడు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాస్కర్‌ను త్రిపుర గవర న్ర్ నల్లు ఇంద్రసే నారెడ్డి పరామర్శించారు. మలక్‌పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్‌లోని రామాల యం 2ఆర్‌టి కాలనీలోనున్న భాస్కర్ నివాసానికి శుక్రవారం మధ్యాహ్నం విచ్చేసిన గవర్నర్ భాస్కర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు కళ్లెం బాల్‌రెడ్డి, చిలుకూరి రాంరెడ్డి, నామ్ రాంరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ

వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, పవన్‌కుమార్, డాక్టర్ విజయరంగ

ఎల్.బి.నగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్తా, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం న్యూమారుతినగర్ సంక్షేమ సంఘం భవనంలో ఉచిత వైద్య శిబిరం, ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య సంఘం, లయన్స్‌క్లబ్ సబ్యులను అభినందించారు. లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా మాట్లాడుతూ అక్టోబర్ 19 నుండి 25వ తేదీ వరకు జరుగుతున్న క్యాన్సర్ వారోత్స వాల్లో భాగంగా ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకుడు ప్రవీణ్‌కుమార్, ఫిలింబోర్డు సబ్యుడు డాక్టర్ మొగుళ్ళపల్లి ఉపేందర్‌గుప్తా, కాంగ్రెస్ నేతలు వజీర్ ప్రకాష్‌గౌడ్, బండ సురేందర్‌రెడ్డి, ఎల్‌వి.కుమార్, మంచుకొండ సురేందర్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాసుగు ప్తా, లయన్స్‌క్లబ్ కొత్తపేట అధ్యక్షులు కర్నె శ్రీనివాసరావు, కోలా శ్రీనివాసరావు, సత్తయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.